# News Items in Various Daily News Papers on 11-11-2016

## In Sakshi

# డిసెంబర్ 15 నుంచి ఇండియన్ రోడ్ కాంగ్రెస్

### ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష



సాక్షి, హైదరాబాద్: వచ్చే నెలలో హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇండియన్ రోడ్ కాంగ్రెస్ 77వ వార్షిక సదస్సును విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మ సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ఆయా శాఖల అధికారులతో సచివాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిసెంబర్ 15 నుంచి 18 వరకు సదస్సు జరగనున్న నేపథ్యంలో నగరంలో రోడ్లను సుందరంగా మార్చాలని జీహెచ్ఎంసీ అధికా రులను ఆదేశించారు. రోడ్లపై చెత్త లేకుండా పారిశుధ్యంపై దృష్టి సారించాలని ఆదేశించారు. సదస్సుకు హాజరయ్యే దాదాపు 3 వేల మంది ప్రతినిధుల పర్యటనల కోసం పర్యాటక శాఖ ఏర్పాట్లు చేయాలన్నారు.

**హైటెక్స్‌లో సదస్సు..**

ఇండియన్ రోడ్ కాంగ్రెస్ 1934లో ఏర్పడ్డ తర్వాత దేశంలోని వివిధ నగరాల్లో నాలుగు రోజుల చొప్పున సదస్సులు నిర్వహించటం ఆనవాయితీ. 1998లో నగరంలోని పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన తర్వాత మళ్లీ ఇప్పుడు అవకాశం లభించింది. రోడ్ల నాణ్యతను పెంచటంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఇందులో చర్చిస్తారు. ఇటీవల తెలంగాణకు కొత్తగా 2,500 కి.మీ. కొత్త జాతీయరహదారులు మంజూరైన నేపథ్యంలో వాటి నిర్మాణంలో అనుసరించాల్సిన ఆధునిక పరిజ్ఞానం, దేశంలోనే గొప్ప రోడ్లుగా వాటిని తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలై ఇందులో సూచనలు అందే అవకాశం ఉంటుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

సాక్షి SAKSHI TELUGU DAILY Fri, 11 November 2016 epaper.sakshi.com//c/14591698

## In Vaartha



గురువారం హైదరాబాద్‌లో అధికారులకు ఆదేశాలిస్తున్న సిఎస్ రాజీవ్‌శర్మ

# ఇండియన్ రోడ్డు కాంగ్రెస్ వార్షిక సదస్సుకు అన్ని ఏర్పాట్లు

### అధికారులకు సిఎస్ రాజీవ్ శర్మ ఆదేశం

**హైదరాబాద్, నవంబర్ 10, ప్రభాతవార్త:** ఇండియన్ రోడ్డు కాంగ్రెస్ 77వ వార్శిక సదస్సు విజయవంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఇండియన్ రోడ్డు కాంగ్రెస్ వార్శిక సదస్సు డిసెంబర్ 15 నుండి 18 వరకు హైదరాబాద్‌లో జరుగనున్నాయి. గురువారం సచివాలయంలో ఇడియన్ రోడ్డు కాంగ్రెస్ సదస్సు ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సిఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సు సందర్భంగా రోడ్లకు మరమ్మత్తులు, జిహెచ్ఎంసి ద్వారా హోర్డింగ్స్, పారిశుద్ధ్యం, టూరిజం శాఖ ద్వారా పర్యటనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పోలీసు బందోబస్తు, అగ్ని ప్రమాదాల నియంత్రణ చర్యలు, ట్రాఫిక్ నిర్వహణ తదితర పనులు చేపట్టాలన్నారు. ఈ సదస్సుకు దాదాపు 2500 నుండి 3,000 మంది ప్రతినిధులు పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. సదస్స నిర్వహణకు సంబంధించి ఇప్పటికే సంబంధిత శాఖల్లో సమీక్షా సమావేశాలు నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా రోడ్లు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి సునీల్‌శర్మ ఈ సందర్భంగా సిఎస్‌కు వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి సునీల్ శర్మ, మెట్రోరైల్ ఎండి ఎన్‌విఎస్ రెడ్డి, టూరిజం కార్పొరేషన్ ఎండి క్రిస్టినా చొంగ్తు, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ స్టీఫెన్ రవీంద్ర, ఇఎన్‌సిలు గణపతిరెడ్డి, రవీందర్ రావు, న్యాక్ డిజి బిక్షపతి, జిహెచ్ఎంసి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

వార్త Fri, 11 November 2016 epaper.vaartha.com//c/14591967